ChimataMusic.com
Patha Patala Parnasala

# నీలో విరిసిన అందాలన్నీ.. నాలో వీడని బంధాలాయే

చిత్రం: మనుషులు - మట్టిబొమ్మలు (1974)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: బి. శంకర్ (ఘజల్ శంకర్)

గీత రచయిత:

---

పల్లవి:

నీ..లో విరిసిన అందాలన్నీ నా..లో వీడని బంధాలాయే

ఓ..ఓ..ఓ.. నీ..లో పలికిన రాగాలన్నీ నా..లో శ్రావణ మేఘాలాయే

నీ..లో విరిసిన అందాలన్నీ నా..లో వీడని బంధాలాయే

ChimataMusic.com

చరణం 1:

అల్లరి గాలి నిమిరేదాకా మల్లెమొగ్గకు తెలియదు..

Patha Patala Parnasala

ఏమనీ?

తానొక తుమ్మెదకై తపియించేనని!

తానొక తుమ్మెదకై తపియించేనని!

మూగకోరిక ముసిరేదాకా.. మూగకోరిక ముసిరేదాకా..

మూసిన పెదవికి తెలియదు..

ఏమనీ?

తానొక ముద్దుకై తహ తహలాడేనని

తానొక ముద్దుకై తహ తహలాడేనని

ఆ కోరికలే ఇద్దరిలోనా.. కోరికలే ఇద్దరిలోనా..

కార్తీక పూర్ణిమలై వెలగాలి

నీ..లో విరిసిన అందాలన్నీ నా..లో వీడని బంధాలాయే

ఓ..ఓ..ఓ..

చరణం 2:

మధుమాసం వచ్చేదాకా మామిడిగుమ్మకు తెలియదు..

ఏమనీ??

తానొక వధువుగా ముస్తాబైనానని!

తానొక వధువుగా ముస్తాబైనానని!

ఏడడుగులు నడిచేదాకా.. ఏడడుగులు నడిచేదాకా..

వధూవరులకే తెలియదు..

ఏమనీ?

ఆ ఏడడుగులు ఏడేడు జన్మలబంధాలని!

ఆ ఏడడుగులు ఏడేడు జన్మలబంధాలని!

ChimataMusic.com
Patha Patala Parnasala

ఆ బంధాలే ఇద్దరిలోనా.. బంధాలే ఇద్దరిలోనా..

కార్తీక పూర్ణిమలై వెలగాలి

నీ..లో విరిసిన అందాలన్నీ నా..లో వీడని బంధాలాయే

ఓ..ఓ..ఓ.. నీ..లో పలికిన రాగాలన్నీ నా..లో శ్రావణ మేఘాలాయే